క్లుప్తంగా

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



పిట్లం(జుక్కల్): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి రోహిత్ పేర్కొన్నారు. గురువారం పిట్లం సీహెచ్‌సీ పరిధిలో ఆస్పత్రి, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి యాంటీ లార్వల్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా మురికి కాలువలలో థిమోపస్ మందును పిచికారి చేయించారు. పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మక్క పంటపై అడవి పందుల దాడి

తాడ్వాయి: మండలంలోని ఆయా గ్రామాల్లో చేతికి వచ్చిన మొక్కజొన్న పంటలో అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయి. తాడ్వాయికి చెందిన ఎరవటి శ్రీకాంత్, ఎరవటి రమేష్ దేమికలాన్ శివారులో గల ఎకరంన్నర భూమిలో మొక్కజొన్న పంట సాగు చేశారు. పంటపై అడవి పందులు దాడి చేయడంతో పూర్తిగా ధ్వంసమైంది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. కౌన్సిలర్ విజయలక్ష్మి, నాయకులు శ్రీనివాస్, తిరుపతి, దామోదర్ తదితరులున్నారు.

మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జన ఆరోగ్య సమితి(జేఏఎస్-జాస్) కృషి చేయాలని ఎంపీపీ రాజ్‌దాస్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం జన ఆరోగ్య సమితిపై వైద్యసిబ్బంది సర్పంచ్‌లకు, ఎంపీటీసీ సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు అందించే వైద్యసేవలను జాస్ సభ్యులు పరిశీలించాలన్నారు. పీహెచ్‌సీకి వచ్చే నిధుల వినియోగంపై జాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి చర్చించాలన్నారు. జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, జాస్ ప్రత్యేకాధికారి శిరీష, మండలసమాఖ్య అధ్యక్షురాలు శాంత, పీహెచ్‌సీ డాక్టర్ సృజన్ పాల్గొన్నారు.

సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ

బిచ్కుంద: మండలంలోని వాజిద్‌నగర్ హైస్కూల్‌లో గురువారం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సర్పంచ్ అనుయా, డాక్టర్ సంతోష్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్, ఎంపీటీసీ సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను వసూళ్లపై దృష్టి సారించాలి



నాగిరెడ్డిపేట: ఇంటిపన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని నాగిరెడ్డిపేట మండల పంచాయతీ అధికారి(ఎంపీవో) శ్రీనివాస్ సూచించారు. గోపాల్‌పేటలో గురువారం చేపట్టిన పన్నుల వసూళ్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ నెలాఖరులోగా గ్రామంలో వంద శాతం పన్నులను వసూలు చేయాలని ఆయన సూచించారు. గోపాల్‌పేటలో ఇంటిపన్నుల తోపాటు నాన్‌టాక్స్ ఫీజులను సైతం వసూలు చేయాలని ఆయన చెప్పారు. పంచాయతీ కార్యదర్శి భూమేశ్వర్, ప్రభాకర్ ఉన్నారు.

24 గంటల విద్యుత్ ఉత్తమాటలు

భిక్కనూరు: వ్యవసాయ రంగానికి ప్రభుత్వం 24గంటల విద్యుత్ ఇస్తున్నట్టు చెప్పడం పూర్తిగా బోగస్ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ అన్నారు. గురువారం ఆయన భిక్కనూరులో మాట్లాడారు. రైతులకు త్రీ ఫేస్ విద్యుత్ ప్రతిరోజు 9 గంటల నుంచి 12 గంటలకు మించి రావడం లేదన్నారు. ప్రభుత్వం రైతులుందరికీ రుణమాఫీ అమలు చేయాలన్నారు.



జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ రాజేశ్వర్



బాన్సువాడలో..



పిట్లంలో.. జాతీయ బీసీ సంఘం సభ్యులు

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



నిజాంసాగర్‌లో..



బిచ్కుందలో కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్‌సింధే

సాక్షి, నెట్‌వర్క్: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తి బాపూజీ అన్నారు. బిచ్కుందలో నివాళి అర్పించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు.



ఎల్లారెడ్డిలో..



మద్నూర్‌లో..



లింగంపేట పద్మశాలి సంఘంలో..

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి



తాడ్వాయిలో పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



బాన్సువాడలో..



లింగంపేటలో..

సాక్షి, నెట్‌వర్క్: ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. ఈ నెల 25న కామారెడ్డిలో జరిగే ధర్మ యుద్ధం మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ముదిరాజ్ సంఘాలు ఒక వేదిక మీదికి వచ్చి పోరాటం చేయాలన్నారు. రాజకీయ పార్టీల నేతలు ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయన్నారు. జనాభాలో అధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యే టిక్కెట్లను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నేడు 'డబుల్' ఇళ్ల ప్రారంభం

బాన్సువాడ: బీర్కూర్ మండలం బైరాపూర్, సంబాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను శుక్రవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ తెలిపారు. బైరాపూర్‌లో 43 ఇళ్లు, సంబాపూర్‌లో 25 ఇళ్లను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



నస్రుల్లాబాద్: మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గురువారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో పవన్ గౌడ్, మోహన్, మహేష్‌గౌడ్, అబ్బగౌడ్ ఉన్నారు.

డీజేలకు అనుమతి లేదు



రాజంపేట/పిట్లం: గణేశ్ శోభాయాత్రలకు డీజే అనుమతి లేదని రాజంపేట ఎస్సై సంపత్, పిట్లం ఎస్సై విజయ్ తెలిపారు. గురువారం తలమడ్లలో సర్పంచ్ యాదవరెడ్డి ఆధ్వర్యంలో యువజన సంఘాలతో ఎస్సై మాట్లాడారు. పిట్లం పోలీస్ స్టేషన్‌లో డీజే నిర్వాహకులతో ఎస్సై మాట్లాడారు. శోభాయాత్రలకు, మండపాల వద్ద డీజేలు పెడితే చర్యలు తప్పవన్నారు. నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. డీజే ఉన్న నిర్వాహకులను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు.

బాధితుడికి ఫోన్ అందజేత

ఎల్లారెడ్డిరూరల్: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎల్లారెడ్డి ఎస్సై గణేష్ అన్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ వివరాలను తెలుసుకుని బాధితుడు ఈశ్వర్‌కు గురువారం ఆయన అందించారు.

ఆశావర్కర్ల సమ్మె నోటీస్





దోమకొండలో వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు, పిట్లంలో..

సాక్షి, నెట్‌వర్క్: తమ సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్లకు సమ్మె నోటీస్ అందజేశారు. ఆశావర్కర్లకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు.

ల్యాబ్ టెక్నిషియన్‌కు దేహశుద్ధి

కామారెడ్డిటౌన్: జిల్లాలోని ఓ పీహెచ్‌సీలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్ అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగినితో కామారెడ్డిలోని ఓ ఇంట్లో రాసలీలలు సాగిస్తుండగా స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఓ పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నిషియన్‌గా విధులు నిర్వహిస్తున్న సదరు వ్యక్తి జిల్లా కేంద్రంలోని అద్దెకు ఉంటున్నాడు. అదే పీహెచ్‌సీలో పని చేస్తున్న ఓ మహిళతో పరిచయం పెంచుకుని కొన్ని నెలలుగా వివాహేతర సంబంధం సాగిస్తున్నాడు. గురువారం ఆ ఇద్దరిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. సదరు వ్యక్తికి వివాహం కాగా, ఆ మహిళలకు మాత్రం కాలేదు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు జరిపారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి



గాంధారి: వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జెడ్పీటీసీ శంకర్ నాయక్, ఎంపీపీ రాధాబలరామ్, సర్పంచ్ సంజీవు అన్నారు. గురువారం స్థానిక సీహెచ్‌సీని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

ఎల్లారెడ్డి/బీబీపేట/రాజంపేట: తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మె గురువారం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నిజాంసాగర్: తల్లీబిడ్డల సంక్షేమం కోసం పాటుపడుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే కాంగ్రెస్ తరపున పోరాటం చేస్తామన్నారు. రవీందర్‌రెడ్డి, రాజారాం, భూమాగౌడ్, ఆకాష్, దుర్గయ్య, అనీస్ తదితరులు పాల్గొన్నారు.

గణపతయే నమః



దేవునిపల్లిలో పూజలు చేస్తున్న మహిళలు



లింగంపేటలో అన్నదానం



గోపాల్‌పేటలో..



నస్రుల్లాబాద్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో గణేశ్ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. మండపాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో మండపాల నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఊరూరా మట్టి సేకరణ



మట్టి సేకరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు

నిజాంసాగర్: మేరా మాటి– మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జుక్కల్ మండలంలోని పోచారం, విఠల్‌వాడి, పోచారం తండాలో మట్టిని సేకరించామని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార తెలిపారు. ఆయా గ్రామాల్లో సేకరించిన మట్టిని ఢిల్లీలో స్మృతి వనం ఏర్పాటు కోసం పంపిస్తామని చెప్పారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని లింగంపల్లి, విఠల్‌వాడి గ్రామాల్లో మట్టి సేకరించినట్లు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజయ్ పటేల్ తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార పాల్గొన్ని మట్టి సేకరించారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం



వినతిపత్రం ఇస్తున్న ఎండీఎం నిర్వాహకులు

ఎల్లారెడ్డిరూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఎండీఎం నిర్వాహకులు గురువారం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఎండీఎం నిర్వాహకులకు పెంచిన వేతనాలను ఏప్రిల్ నుంచి అమలు చేయాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి రూ.25 చొప్పున చార్జీలు పెంచాలని కోరారు. సాయిలు, దుర్గవ్వ తదితరులున్నారు.

హిందీతో భిన్నత్వంలో ఏకత్వం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కిష్టయ్య

కామారెడ్డి అర్బన్: దేశంలో భిన్నత్వంలో ఏకత్వం హిందీ భాష ద్వారా సాధ్యమైందని కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కిష్టయ్య అన్నారు. గురువారం సాయంత్రం కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ భాష దినోత్సవం నిర్వహించారు. కళాశాల హిందీ విభాగాధిపతి శ్రీనివాస్‌రావు మాట్లాడుతు.. హిందీ ఉపాధి భాషగానే కాకుండా మంచి సాహిత్యం ఉన్న భాష అన్నారు. తెలుగు విభాగాధిపతి శంకర్, ఐక్యూఏసీ సమన్వయకర్త రామకృష్ణ, ఎన్‌సీసీ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు అందజేత



భిక్కనూరు: భిక్కనూరు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల డార్మెట్ రూములకు దోమ తెరలను, ఫ్యాన్లను గురువారం అందజేశారు. ప్రిన్సిపాల్ నర్సింహరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిన మున్నూరుకాపులు



మద్నూర్/బాన్సువాడ: బిచ్కుందలో గురువారం నిర్వహించిన మున్నూరు కాపు సింహ గర్జన సభకు మద్నూర్, డోంగ్లీ, బీర్కూర్ మండలాలకు చెందిన మున్నురుకాపు సంఘ నాయకులు, సభ్యులు భారీగా తరలివెళ్లారు. వివిధ గ్రామాలకు చెందిన మున్నూరు కాపులు మద్నూర్, బీర్కూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించి బిచ్కుందకు వెళ్లారు.

సంక్షిప్తం

తాడ్వాయిలో స్వచ్ఛభారత్

తాడ్వాయి: తాడ్వాయిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతివాడలో తిరుగుతూ చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. సర్పంచ్ సంజీవులు, కార్యదర్శి బాలు, యువకులు స్వామి, రాజేందర్, అనిల్, పోశెట్టి, రాధ, భాగ్య పాల్గొన్నారు.

టార్పాలిన్ల పంపిణీ

బీబీపేట: మండలంలోని యాడారంలో వర్షాలతో ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో టార్పాలిన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకట్‌రావు, ఎంపీటీసీ రవి, స్వామి, బాపురెడ్డి, వెంకటేశం, నర్సింలు, రవి, సత్యం పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

దోమకొండ: మండలంలోని అంబారిపేట బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సరికొండ లింగారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి కుటుంబసభ్యులకు గురువారం ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ రూ.50వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గంధ్ర మధుసూదన్‌రావ్ చేతుల మీదుగా వారికి అందించారు. జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, శంకర్‌రెడ్డి, కుంచాల శేఖర్, తిరుపతిగౌడ్, నల్లపు శ్రీను, నాగరాజ్‌రెడ్డి, గజవాడ శ్రీకాంత్, మేర్గు రమణారెడ్డి ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు..

దోమకొండ: మండలంలోని లింగుపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందర్‌రావు సహాయంలో రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినట్లు బీజేపీ మండలాధ్యక్షుడు చింతల రాజేష్ అన్నారు. మహేశ్వరి తండ్రి సాయిలకు చెక్కు అందజేశారు. శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

భిక్కనూరు: భిక్కనూరు, రామేశ్వర్‌పల్లి, సిద్దరామేశ్వర్‌నగర్‌లో గురువారం రెండున్నర గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా చేసే యంత్రం చెడిపోవడంతో సాయంత్రం 5:45 గంటల నుంచి రాత్రి 8:15 గంటలకు వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించారు.

గోపాల్‌గౌడ్‌కు సన్మానం

ఎల్లారెడ్డి: కళారంగంలో ప్రావీణ్యుడు చుక్క గోపాల్‌గౌడ్ అని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ అన్నారు. కళారంగంలో నంది అవార్డును పొందిన గోపాల్‌గౌడ్‌ను గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షులు బాలకిషన్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్ తదితరులున్నారు.

పోస్టల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

భిక్కనూరు: ప్రతి ఒక్కరూ పోస్టల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూరు పోస్టు మాస్టర్ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో పోస్టల్ బీమా పథకంపై అవగాహన కల్పించారు. 18 ఏళ్ల నుంచి 65 ఏళ్లలోపు వారు ఏడాదికి రూ.399 చెల్లించి బీమా తీసుకుంటే ప్రమాదవశాత్తు మరణిస్తే నామినికి రూ.10 లక్షలు వస్తాయన్నారు. ఐపీపీబీ మేనేజర్ పవన్‌రెడ్డి, బీపీఎం సిద్దరాములు, పోస్టల్ సిబ్బంది సురేశ్, రాజుర, సుధాకర్, సర్పంచ్ పోతిరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సరెడ్డి పాల్గొన్నారు.